దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

సత్తుపల్లి : దుర్గాదేవీ అవతారంలో అమ్మవారు

కూసుమంచిలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో..

కారేపల్లి : అన్నపూర్ణాదేవీ అలంకరంలో

చింతకానిలో లలితాదేవి రూపంలో

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 7: సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్, నాయకులు పాల్గొన్నారు.

పెనుబల్లి, అక్టోబర్ 7: జమలాపురం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదోరోజు సోమవారం కొనసాగాయి. నిత్య పూజా కార్యక్రమాలు, శివాలయంలో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవీ అలంకారంలో దర్శనమిచ్చారు.

సత్తుపల్లి, అక్టోబర్ 7: పట్టణ శివారులోని సరస్వతి అమ్మవారి ఆలయంలో సోమవారం అమ్మవారు దుర్గాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో కుంకుమ పూజలు, సరస్వతి పూజలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు.

రఘునాథపాలెం, అక్టోబర్ 7: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం 2వ డివిజన్‌లోని ముత్యాలమ్మ ఆలయం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, మలీదు జగన్‌మోహన్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ 2వ డివిజన్ ఇన్‌చార్జి చిలుమూరు కోటి, స్థానిక పెద్దలు కాలువ నర్సింహారావు, శీలం శ్రీను, బత్తిని వెంకన్న, మలీదు నాగేశ్వరరావు, చిర్రా రాంబాబు, చల్లా రాంబాబు, డేగల ఉపేందర్, బోయిన సురేశ్, జీ గోపి, చిన్న మల్లేశం, గాజుల భద్రయ్య, సీహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి, అక్టోబర్ 7: కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులోని శివాలయం భక్తమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపంలో సోమవారం అమ్మవారు అన్నపూర్ణాదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చింతకాని, అక్టోబర్ 7: మండలంలోని నాగులవంచ, ప్రొద్దుటూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద అమ్మవారు 5వ రోజు లలితాదేవి రూపంలో దర్శనమిచ్చారు.

రఘునాథపాలెం : 2 వ డివిజన్‌లో అన్నదానం

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

పెనుబల్లి, అక్టోబర్ 7: పెనుబల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలు, లోవోల్టేజీ సమస్య నివారణ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజలు గ్రీవెన్స్‌లో తహసీల్దార్ ప్రతాప్, విద్యుత్‌శాఖ ఏఈ రవితేజకు వినతిపత్రాలు అందజేశారు. పెనుబల్లిలో అదనంగా రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని, బీసీ కాలనీ వాసుల రేషన్‌కార్డులు, ఓట్లు మార్చాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొర్రా కోటేశ్వరరావు, చిలుకుబత్తుల చెన్నారావు, మల్లెల రాజా, కాటిని చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

WANTED

★ఖమ్మం నగరంలోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు, స్త్రీ/పు, విశ్రాంత ఉద్యోగులు కావలెను. ఇంటి వద్ద ఉంటూ సంపాదించుకునే సువర్ణావకాశం. 9700603643, 7730068211.
NT-338904

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

జిల్లా పలు చోట్ల ఆరో రోజూ కొనసాగిన బతుకమ్మ సంబురాలు

ఖమ్మం ఎడ్యుకేషన్ : బతుకమ్మలతో ఖమ్మం వండర్‌కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయులు

రఘునాథపాలెంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

వేంసూరు : లచ్చన్నగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో బతుకమ్మ వేడుకలు..

చింతకానిలో బతుకమ్మ ఆడుతున్న వైద్య సిబ్బంది

కూసుమంచి మండలం కిష్టాపురంలో బతుకమ్మ వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్/ రఘునాథపాలెం, అక్టోబర్ 7: తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బతుకమ్మ ఇక్కడి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపుతుందని వక్తలు పేర్కొన్నారు. సాంస్కృతిక పునరుజ్జీవ ప్రతీక అయిన పూలపండుగను ఊరూవాడా ఉత్సాహంగా జరుపుకుంటుడడం ఆనందదాయకమని అన్నారు. రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా వాడవాడలా కొనసాగుతున్నాయి. ఆరో రోజు సోమవారం అలిగిన బతుకమ్మ అయినందున అతివలెవ్వరూ బతుకమ్మ ఆడనప్పటికీ ఐదో రోజు ఆదివారం అర్ధరాత్రి వరకూ ఆనందోత్సాహాల మధ్య ఆడిపాడారు. తంగేడు, బంతి, గూనుగు, గుమ్మడి, తామర తదితర పూజల సేకరించి, అన్నింటినీ కలిపి అందంగా పేర్చి బతుకమ్మలను తయారుచేశారు. 'బంగారు బతుకమ్మ ఉయ్యాల..' అంటూ సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకూ ఆడిపాడి అనంతరం వాటిని స్థానిక జలాశయాల్లో నిమజ్జనం చేశారు. ఖమ్మంలోని వండర్ కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయినులు అలంకరించిన బతుకమ్మలు ఆకట్టుకున్నాయి. స్కూల్ కరస్పాండెంట్ కొండపల్లి శశిధర్ రెడ్డి, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు. అలాగే, రఘునాథపాలెంలోనూ పలు గ్రామాల మహిళలు సోమవారం మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలను తీసుకొచ్చి ఆడిపాడారు.

వేంసూరు, అక్టోబర్ 7: బతుకమ్మ వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధానసెంటర్‌లో బతుకమ్మలను తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో వేడుకలు జరిపారు. లచ్చన్నగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్ మంతాయారు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

కూసుమంచి, అక్టోబర్ 7: కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మ సంబురాలను మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. కిష్టాపురం హనుమాన్ గుడి వద్ద, చౌటపల్లి, పాలేరులో, నాయక్‌గూడెం, నర్సిహాలగూడెంల్లో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి.

చింతకాని, అక్టోబర్ 7: తెలంగాణ ప్రాంత సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని మండల వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ ఆల్తాఫ్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ కార్యాలయంలో సోమవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం పని ఒత్తిడిలో ఉండే సిబ్బందికి ఇలాంటి పండుగలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, మన సంస్కృతీ, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎండీ ఆల్తాఫ్, సీహెచ్‌వో టీ వీరేంద్ర, సూపర్‌వైజర్ వేమిశెట్టి కృష్ణారావు, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'విన్‌ఫీల్డ్'కు సీబీఎస్ఈ అనుమతులు

వివరాలు వెల్లడించిన స్కూల్ డైరెక్టర్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 7: ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వ సిలబస్‌తో కొనసాగుతూ వస్తున్న ఖమ్మం విన్‌ఫీల్డ్ పాఠశాలలో తదుపరి విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈలో విద్యాబోధన కూడా అందుబాటులోకి వస్తుందని పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిశోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు ఖమ్మంలోని తమ పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆ వివరాలు వెల్లడించారు. సీబీఎస్ఈ అనుమతులతో జాతీయస్థాయి విద్యాబోధనను జిల్లా విద్యార్థులకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక ప్రమాణాలతో పాఠశాల నిర్వహణ చేపడుతున్న తాము.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తూ ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని అన్నారు. ఇక నుంచి సీబీఎస్ఈలో కూడా అత్యుత్తమ విద్యాబోధనను అందించనున్నట్లు చెప్పారు. సీబీఎస్ఈగా అప్‌గ్రేడ్ కోసం ఢిల్లీస్థాయిలో గతంలోనే తాము అనుమతులను కోరినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సీబీఎస్ఈ అధికారులు వచ్చి తమ పాఠశాలలలో అత్యాధునిక ప్రమాణాలతో కూడిన సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్, విశాలమైన ప్రాంగణం, గ్రంథాలయం వంటి వాటన్నింటినీ పరిశీలించి సంతృప్తినికి వ్యక్తం చేసి అనుమతులు మంజూరు చేసినట్లు వివరించారు. సీబీఎస్ఈలో పదో తరగతి వరకు నిర్వహణకు అనుమతులు వచ్చాయని, రాబోయే విద్యాసంవత్సరం నుంచి ప్రవేశాలు చేపడతామని తెలిపారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ అనుమతి పత్రాలను చూపిస్తున్న విన్‌ఫీల్డ్ డైరెక్టర్లు

ఇద్దరిపై కేసు నమోదు

చింతకాని, అక్టోబర్ 7: మండల పరిధిలో కోమట్లగూడెం గ్రామానికి చెందిన వెంకట్రామిరెడ్డి, రామకోటిరెడ్డిపై చింతకాని పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యలమద్ది సుధాకర్ కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామంలో సీతమ్మకు చెందిన మామిడి తోటను గేదెల మేత కోసం కౌలుకు తీసుకున్నారు. సోమవారం గేదెలను మేపేందుకు మామిడి తోటలోకి వెళ్తుండగా వెంకట్రామిరెడ్డి, రామకోటిరెడ్డి కలిసి సుధాకర్‌ను అడ్డగించి తమకు చెప్పకుండా కౌలుకు ఎలా తీసుకున్నావని అసభ్య పదజాలంతో దూషించి బెదిరించారు. దీంతో సుధాకర్ ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

బోనకల్లు, అక్టోబర్ 7: పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రజావాణిలో ఎంపీడీవో కోటేశ్వరశాస్త్రికి సీపీఎం మండల కమిటీ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతిఒక్కరికీ అధికారులు వారికి ఇండ్లు ఇవ్వాలని కోరారు.

ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

తిరుమలాయపాలెం, అక్టోబర్ 7: మండలంలోని కొక్కిరేణి, పైనంపల్లి, తిరుమలాయపాలెంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ ఆయా గ్రామస్తులు సోమవారం ప్రజాపాలనలో తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రాలు అందజేశారు. బీఆర్ఎస్, బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. మండలంలోని సుబ్లేడులో ఎస్టీ విద్యార్థుల హాస్టల్‌ను కొనసాగించాలని కోరుతూ ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్ మందడి ఇజ్రాయేల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఏడు దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు.

విషాహారం తిని కోతులు మృతి

తల్లి మృతదేహం వద్ద విలపిస్తున్న కోతి

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 7: మండల పరిధిలోని కిష్టారం గ్రామ శివారులోని లారీ యూనియన్ ఆఫీస్ వద్ద విషపు ఆహారం తిని సుమారు 20 కోతుల వరకు మృతిచెందాయి. గుర్తు తెలియని వ్యక్తులు విషం కలిపిన ఆహారం పెట్టడంతో వాటిని తిన్న కోతులు మృత్యువాత పడ్డాయి. మృతిచెందిన కోతులు వద్ద ఓ పిల్ల కోతి తన తల్లి కోతిని పట్టుకొని అరుస్తూ ఉండడంతో చూపరులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న హిందూ సమాజం సభ్యులు కోతులకు దహన సంస్కారాలు నిర్వహించారు.

ఆకుతోట వెంకయ్యకు పలువురు నివాళి

వెంకయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

కొణిజర్ల, అక్టోబర్ 7: కమ్యునిస్టు పార్టీ సీనియర్ నాయకుడు ఆకుతోట వెంకయ్య ఆదర్శవాది అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యర్రా బాబు అన్నారు. సోమవారం తనికెళ్లలో సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆకుతోట వెంకయ్య వర్ధంతిని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీవీ.రావు, గడల సీతారామయ్య, కనపర్తి విష్ణుమూర్తి, యాసా వెంకటేశ్వరరావు, లేడిబోయిన గోపాలరావు, పసుమర్తి శంకర్‌రావు, నాగరాజు, రాములు, రాంబాబు, వెంకయ్య, మంగపతిరావు, పుల్లారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇజ్రాయెల్ చర్యలను ఖండించాలి

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న నాయకులు

ఎర్రుపాలెం, అక్టోబర్ 7: పాలస్తీన ప్రజలపై జరుగుతున్న మారణహోమం తీవ్రతరం అవుతుందని, వందలాది మంది పాలస్తీనా ప్రజలు మృత్యువాత పడుతున్నారని, పాలస్తీన ప్రజలకు అండగా ఇజ్రాయెల్ చర్యలను భారత సమాజం ముక్తకంఠంతో ఖండించాలని సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పిలుపునిచ్చారు. జాతీయ వామపక్షాల కమిటీల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని రింగ్‌సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు షేక్ నాగుల్‌మీరా, మేకల పుల్లయ్య, నాగులవంచ సత్యనారాయణ, నక్క పుల్లారావు, షేక్ మాబూబ్‌సాహేబ్, వెంకటరామయ్య, బసవయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొణిజర్ల, అక్టోబర్ 7: తనికెళ్ల ఉపకేంద్రం పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ అవసరాల కోసం నూతనంగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్, బ్రేకర్ అమర్చుటకు తనికెళ్ల ఉపకేంద్రం పరిధిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు సరఫరా నిలిపివేస్తున్నామని పెద్దగోపతి ఏఈ తెలిపారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి రూ.10వేలు అందజేత

వైరాటౌన్, అక్టోబర్ 7: వైరా మండలం దిద్దెపూడి గ్రామానికి చెందిన శ్రీహర్షిత ఎంబీబీఎస్ సీటు సాధించింది. షేక్ లతీఫ్, సోషల్ వర్కర్, షేక్ చిన్న హుస్సేన్ విద్యార్థిని శ్రీహర్షితను సత్కరించి రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో మోరంపూడి మోహన్‌రావు, షేక్ బాషా పాల్గొన్నారు.

దివ్యాంగులకు అన్నదానం

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 7: పేదల నేస్తం సేవా సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి సిద్ధారంరోడ్డులోని స్వర్ణిక దివ్యాంగుల ఆశ్రమంలో నరేష్, నాగలక్ష్మి దంపతుల కుమార్తె కేషిత పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. పేదల నేస్తం దుర్గారావు, ఆశ్రమ వ్యవస్థాపకుడు రవికుమార్, యశ్విక, లక్ష్మణరావు, కృష్ణకుమారి, లోక్షిత, ,భవిష్య, ప్రజ్ఞ, ఆశ్రమవాసులు బాజీబాబా పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

కొణిజర్ల, అక్టోబర్ 7: మండల కేంద్రమైన కొణిజర్లకు చెందిన షేక్ సోండ్‌బీ అనారోగ్యంతో బాధపడుతుండగా బాధిత కుటుంబసభ్యులు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను కలిసి పరిస్థితిని వివరించారు. రవిచంద్ర సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి(సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేయగా రూ.1.50 లక్షలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బాధిత కుటుంబసభ్యులకు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. దీంతో కుటుంబసభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఉచిత చేప పిల్లల పంపిణీ: శివప్రసాద్

ఖమ్మం వ్యవసాయం, అక్టోబర్ 7: కూసుమంచి మండలంలో మంగళవారం ఉదయం 9 గంటలకు ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ సోమవారం ఒక ప్రకనటలో తెలిపారు. కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ చేప పిల్లలను వందశాతం రాయితీపై అందిస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని మత్స్యకార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నెంబర్ ప్లేట్లు లేని 55 వాహనాలు సీజ్: ఏసీపీ

ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న పోలీసులు

మామిళ్లగూడెం, అక్టోబర్ 7: నగరంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న ద్విచక్రవాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 55 వాహనాలను సీజ్ చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు సోమవారం తెలిపారు. నగరంలో కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్నారని అన్నారు. అలాంటి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సీపీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్, ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నెంబర్ ప్లేట్లు లేని 55 వాహనాలను స్వాధీనం చేసుకుని ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించినట్లు వివరించారు. నిందితులకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించామని అన్నారు. నెంబర్ ప్లేట్లు లేకుండా కొందరు తిరుగుతున్న కొందరు వ్యక్తులు.. దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే వాహనదారులందరూ తమ వాహనాలను నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని సూచించారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లయ్య, సీఐలు మోహన్‌బాబు, రామకృష్ణ, ఆర్ఐ సాంబశివరావు, ఎస్ఐలు రవి, సాగర్, రాము తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో అధ్యాపకులకు నియామక పత్రాలు

కేజీబీవీలో ఎంపికైన అధ్యాపకులకు నియామక పత్రాలు అందజేస్తున్న డీఈవో, సూపరింటెండెంట్

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 7: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ఖాళీగా ఉన్న సీఆర్‌టీ, పీజీసీఆర్‌టీ పోస్టుల భర్తీ కోసం అధికారులు ఇటీవలే ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించారు. అన్ని అర్హతలూ కలిగిన 31 మంది అధ్యాపకులకు డీఈవో కార్యాలయంలో సోమవారం నియామకపత్రాలు అందజేశారు. వెంటనే కేజీబీవీల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు. డీఈవో సోమశేఖరశర్మ, సూపరింటెండెంట్ శ్రీధర్, జీఈసీవో తులసి తదితరులు పాల్గొన్నారు.

'హార్వెస్ట్' విద్యార్థిని ప్రతిభ

విద్యార్థినిని అభినందిస్తున్న కరస్పాండెంట్ రవిమారుత్

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 7: నగరంలోని హార్వెస్ట్ కళాశాల విద్యార్థిని షణ్ముఖ ప్రియ జాతీయస్థాయి కోడింగ్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి సోమవారం తెలిపారు. 'చేయూత' ఆర్గనైజేషన్, డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (ఫ్లోరిడా) నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ అభినందించారు.

యూటీ నీటి లిఫ్టింగ్‌ను పరిశీలించిన ఈఈ

యూటీ నుంచి నీటిని తోడుతున్న మోటర్లను పరిశీలిస్తున్న ఈఈ మంగళపుడి వెంకటేశ్వర్లు

కూసుమంచి, అక్టోబర్ 7: సాగర్ ఎడమ కాలువ పాలేరు రిజర్వాయర్ సమీపంలో హట్యా తండా వద్ద యూటీని కూల్చి వేయడంతో నీటిని తోడి వేస్తున్నమోటర్లను ఇరిగేషన్ ఈఈ మంగళపుడి వెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు. యూటీ మధ్యలో గోడ కూలి పోవడంతో ఎడమ పక్కన ఉన్న పొలాల్లోని నీటిని తొడేందుకు ఐదు 100 హెచ్‌పీ మోటర్లు ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణను ఈఈ పరిశీలించారు. కాలువలో నీటి ప్రవాహంతోపాటు నీటి విడుదల సామర్థ్యం వంటి వాటిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపనకు స్థల పరిశీలన

స్కూల్ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బోనకల్లు, అక్టోబర్ 7: రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని గోవిందాపురం-ఎల్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసింది. స్కూల్ భవనాల నిర్మాణాల కోసం లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలోని 20 ఎకరాలను భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు అందజేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు సోమవారం శంకుస్థాపనకు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ.. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ, పంచాయతీరాజ్ డీఈ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.